# కబంధ కౌగిలి

పాలడుగు వెంకటేశ్వరరావు

**సూర్యుడు కొలిమిలాగా మండిపోతున్నాడు.**

**ఎండ మండి పోతా వుంది దేశంలోవి అవి నీతి లాగా. స్ట్రయికు చేసినట్టుగా విలబడి పోయి వుంది గాలి మకురుగా.**

వంగుని పారతో సున్నం తిరగేస్తావున్న తిరపతి నిటారుగా నిలబడ్డాడు. ఎడంచేత్తో తలగుడ్డ ఇప్పి జలపాతాల్లాగా కారి మొహాన్ని ముంచెత్తిన చమటని తుడుచుకున్నాడు.

ఎదురుగ్గా అల్లంత దూరాన వంటరిగా నిలబడున్న యాప చెట్టు కింద నుంచి, చేతులో వున్న యాప బెత్తాన్ని వూగిత్తా, "కానీ కానీ" అని అరిచాడు మేస్త్రీ మీరయ్య. గబుక్కున వంగి పోయి సున్నాన్ని తిరగేయటంలో మునిగిపోయాడు తిరపతి.

ఎండకి మిల మిలా మెరుస్తున్నాయి నల్ల నల్లని కొండలు. ఆ మెరుపుల్లోంచి అవిర్లు నిప్పులు చిమ్ముతా వుండాయ్. గొడి పొయ్యిలాగా మండి పోతావుంది.


"నీయమ్మ" అని తిట్టుకున్నాడు, తిరపతి, మళ్లీ కారి మొహాన్ని, వళ్ళంతటినీ తడిపేసిన చమట్ని తిట్టుకుంటూ, 'ఏమిటీ ఎండా!' అని ఆశ్చర్యపడిపోతా.

"ఒరేయ్! కుంటాడా! అట్టా, పెల్లికొచ్చిన పెద్ద మడిసిలాగా సుతారంగా పని సేత్తే లాబంలేదు. అవతల మాలం దటం లేదని తాపీమేస్త్రీ గొడవ చేత్తావుండాడు" గమేళా పట్టుకొచ్చి నుంచున్న నాంచారయ్య, బొంగురు గొంతుతో అరిచాడు.

తిరపతి చేతులు చక చక కదిలాయి. శరీరం మిషనులాగా ఆడింది.

బుంగల్తో నీళ్ళు వింపుకుని, నడుం వూపుతూ పెళ్ళినడకలు నడుస్తావున్న ఆడంగుల వెనకాల పడ్డాడు మీరయ్య. అతని చేతిలోని వేప బెత్తం గాల్లో ఆడ్తూ, వాళ్ళ పిరుదుల్ని అప్పుడప్పుడూ ముద్దులాడ్తా వుంది. అధార్టీ!

"సచ్చినాడు! ఈడి పెళ్ళాం తాడుతెగ" అని లోలోనే తిట్టుకుంటూ చకచక అడుగు వేశారు ఆడకూలీలు.



వంగి వున్న తిరపతి వీప్మీద వేప బెత్తాం ఛళ్ళున మోగింది.

"ఏరా కుంటి లంజాకొడకా! తడిసిన ఆడవాళ్ళ జాకెట్ల వంక సూత్తా నువ్వు ఇక్కడ నాటకాలాడతా వుంటే అవతల 'మాల'గా పని ఆగి పోతే ఆ నట్టం నీ బాబుగాడిత్తాడను కున్నావంట్రా? ఇంటికి పంపిత్తా దొంగ నాయాలా!"

"నువ్వే లంజా కొడుకువు. నువ్వే దొంగనాయాలవు" కసిగా కొరుక్కుని లోలోపలే తిట్టుకుంటూ, కసపిసా 'మాల' తిరగవేసి, గమేళాల్లోకి ఎత్తాడు తిరపతి.

"కరువొచ్చి పడి, వన్లకోసం జనం ఎగబడేనరికి ఈ మీరిగా డాడిందాటగా, పాడింది పాటగా సాగుతావుంది. కూల్ది బ్బుల్లో కమీషన్లు గొట్టి, రాబందులాగా తెగబలిశాడు లమ్డీకొడుకు. దిక్కూ మొక్కూ లేని ఈ కూల్జనాల చెవటా, నెత్తురు అమ్ముకుని ఈడు మీసాలు బెంచి, కండలు బెంచి, వళ్ళు బలిసి రావణాసురుడ్లాగా చిందులు దొక్కుతావున్నాడు! కానీ కానీ నూరు గొడ్లను తిన్న రాంబందు ఒక్క గాలి పాటుకి తన్నుకుని కింద బడి చావదా?"

తిరపతి గొణుగుడు అస్పష్టంగానే నోరు దాటింది.

"ఏంట్రా! కుంటిగా! ఏంటా గొణుగుడూ! ఎవర్నిరా తిట్టుకుంటున్నావ్? నన్నేనా? ఏం జూసుకునిరా ఆ పొగరూ? దొంగ్నాయాల!"

ఎర్రబడిన కళ్ళతో బుసలు గొట్టాడు మీరయ్య. వాడి నెత్తి మీద దుబ్బుజుత్తు ఎగిరి పడింది. ఆ గండు మొహంలో

కండలు వంకర్లు దిరిగాయి. వాడి మెళ్ళో బంగారు గొలుసు వంకర్లు దిరిగి మడత పడింది. లుంగీ పంచ ఎగ్గట్టి ఎగిరెగిరి పడ్డాడు మీరయ్య.

"కాకి ముక్కుకి దొండపండని అంటారు. అదేంటో తెలుసంట్రా నీకూ ఎర్రి నాయాలా?" వికటంగా నవ్వాడు మీరయ్య.

తెలియదన్నట్టు తలూపాడు తిరపతి.

"నువ్వు కాకి నాకొడుకువి! పోనీ అద్దెలుసా నీకు?"

ఆశ్చర్యంగా కళ్ళు పెద్దవిచేసి చూశాడు తిరపతి.

"ఒరే! నీ గద్దముక్కు, బండపెదాలూ, పెద్దనోరూ, నీ పొట్ట,డొక్కు ఎముకల పోగూ, ఆ కర్రి రంగూ, నువ్వు కాకి వని చెప్తయిరా, చెప్పకనే చెప్తయిరా."

"మరి నువ్వూ?" పౌరుషంగా అడిగాడు తిరపతి.

"పిచ్చెద వా! నా సంగతొదిలెయ్యి. పిట పిటలాడే రయికతో, ఎర్రగాబుర్రగా, బిర్రుగా, నీటుగా, సోకుగా, పిక్కల చీరగట్టి, ఇటుకలు మోసుకెల్తూ, చెరువు దావలాగా కళ్ళు తిప్పుతూ, జనాలకి పిచ్చెత్తిస్తావున్న ఆ ఎర్ర కోక లంజ- నీ పెళ్ళాం వుండే. అదే దొండ పండూ!" కిచ కిచ నవ్వాడు మీరయ్య.

తిరపతి నరాలు బిగుసుకున్నాయ్. వాటిల్లోని రక్తం పొంగెత్తింది. నోరు దెరిచి ఏదో అనబోయాడు. అంతలోనే మీరయ్య తన లావుపాటి శరీరాన్ని వూపుకుంటూ, అడంగుల దిక్కుగా పోయాడు అరుస్తూ.

బొట బొటా కళ్ళ వెంట జారిన కన్నీటిని తుడుచుకున్నాడు తిరపతి. 'ఈ గాడ్దికొడుకుది నోరా, మున్సిపాల్టీ డొడ్డా!'

"ఏంట్రా కుంటాడా? ఏడుత్తున్నావా?



## స్వర్ణాలయం ఆవిష్కరణ

పంజాబ్ సంక్షోభం పూర్వాపరాల్ని నేపథ్యంగా తీసుకొని జర్నలిస్టు శ్రీ పురాణపండ రంగనాథ్ వ్రాసిన "స్వర్ణాలయం" నవలావిష్కరణ సభ ఇటీవల విజయవాడలో జరిగింది. సభకు శ్రీ జంధ్యాల శంకర్ అధ్యక్షత వహించారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ న్యూస్ ఎడిటర్ శ్రీ ఆర్. సంపత్ నవలను ఆవిష్కరించారు.

శ్రీయుతులు పైడిపాటి సుబ్బరామ శాస్త్రి, తూములూరి లక్ష్మీనారాయణ, టి.ఎస్. రామచంద్రరావు, గుంటి పుండరీకాక్షయ్య, చంద్రమోహన్, శ్రీమతి కురుమద్దాలి విజయలక్ష్మి నవల గురించి ప్రసంగించారు.

తొలుత శ్రీ దూపాటి విజయకుమార్ స్వాగతం చెప్పారు. శ్రీ కొత్తపల్లి యజ్ఞేశ్వరశర్మ అతిథుల్ని పరిచయం చేశారు. శ్రీ కె. శ్రీరామచంద్రమూర్తి రచయిత శ్రీ రంగనాథ్‌ను నూతన వస్త్రాలతో సత్కరించారు.

## సమాచారమ్ సమాచారమ్

### వచ్చే మార్చిలో 'నెఫ్జా' పోటీలు

నెల్లూరు ఫిలిం జర్నలిస్టు అసోసియేషన్ 21వ వార్షికోత్సవాన్ని 1985 మార్చి రెండవ వారంలో జరుపుతారు. ఈ సందర్భంగా అఖిలభారత స్థాయిలో నాటక, నాటిక, ఏకపాత్రాభినయ పోటీలు నెల్లూరు టౌను హాలులో నిర్వహిస్తారు. ప్రవాసాంధ్రులు సైతం ఈ పోటీలో పాల్గొనవచ్చును. సినీ నిర్మాతల, సినీ దర్శకుల నటీనటుల సహాయ సహకారాలతో పై పోటీలు జరుగుతాయి. వివరాలకు, సెక్రెటరీ, నెఫ్జా నాటక కళాపరిషత్, నియర్ అనితా హాల్, నెల్లూరు 524 003కు వ్రాయండి.

ఏమయిందిరా?" గమేళాతో 'మాలె'త్తుకు పోటానికి వచ్చిన నాంచారయ్య అడిగాడు.

"ఎందుకురా ఏడుస్తున్నావ్?"

"ఛ. ఛ. నేనా? ఏడ్వటమా? నేనేడవటం లేదేమావా! కంట్లో సిమెంటు వచ్చి పడింది అంతే."

కొంత మలుపుల సందుల్నుంచి తోకాడించుకుంటూ, ఒక నల్ల కుక్క వచ్చి తిరపతి 'మాలు' కలిపే దగ్గర నిలబడింది ఒంటరిగా.

'భౌభౌ' మంటూ, పళ్ళు తెరచి గరగర అంటూ నాలుగు కుక్కలు వచ్చి దాన్ని చుట్టుముట్టాయ్. ఎగబడ్డాయ్.

'ఛె ఛె. ఎహె' అంటూ వాట్ని అదిలించాడు తిరపతి. అయ్యి అవతలకి పోగా ఆ నల్ల కుక్క అక్కడ్నే కూర్చుని, తిరపతిని శ్రద్ధగా గమనించ నారంభించింది. విశ్వాసంతో తోకాడించటం మొదలెట్టింది.

"ఒరే! తిరపతి! ఒక మాటంటాను గాని ఏమనుకోవుగదా" గమేళా పట్టుకుని మళ్ళీ వచ్చిన నాంచారయ్య ప్రస్తావన చేశాడు.

"ఏంటే?" చమటకి తడిసి, ఎండలో నల్లగా నిగ నిగలాడింది తిరపతి శరీరం. పారతో 'మాలు' ఎత్తి గమేళా నింపాడు.

"నువ్వు రత్తాలుని ఎందుకు తెచ్చావురా, పన్లోకి?"

"ఏం?"

"ఏం లేదులే. ఈ ఎండలో ఆడపిల్లని కూడా కష్టపెట్టట మెందుకంటా అని?"

"కష్ట పడకపోతె ఎట్టా? ఆయిదేళ్ళు నోట్లోకి ఎళ్ళాలా వద్దా? మా అమ్మ బాబులు, దానమ్మ బాబులు మేమిద్దరమూ, ఆరుగురు కడుపులు రోజూ నిండాలి. అంచే నాతోపాటూ అదీ కాయ కష్టం చేయక మరి చేసేదే ముందీ మరి?"

"అది సరే లేరా. కానీ— రొండ్రోజుల్నుంచి కళ్ళారా చూస్తావున్న ఒక విషయాన్ని నీకు చెప్పాలా వద్దా, అని నా గుండెల్లో లబ దిబ లాడతన్నానురా."

"ఏంటది?"

"ఆ మేస్త్రీ మీరయ్యగారున్నారు గదా, ఒట్టిదొంగ లఫంగి ముండాకొడుకు!"

"వుంటే....?"

"దున్నపోతుల్లాగా వుండే ఆడి కొడుకులు, ఆబజార్నా కొడుకులు ఇక్కడనే గాలికి తిరుగుతున్నార్రా! ఆ యిద్దరు పొగరట్టిన గిత్తల్లాగా కదం తొక్కి తిరుగుతున్నార్రా!"

"తిరిగితే....?"

"కావాల్నని మీరయ్య గారు మన రత్తిని మనక్కనపడకుండా ఆటుదిక్కున పన్జెయ్యమని తోలార్రా ఇవాళ!"

"తోలితే....?"

"ఆ మీరిగాడి గాడ్దికొడుకులూ ఆపక్కనే జేరార్రా. ఆళ్ళు మదించిన దున్నపోతుల్లాగా ఆ పక్కన పెత్తనం ఎలిగిస్తన్నార్రా. ఆళ్ళ సూపులూ ఆకోతి చేష్టలూ, ఆళ్ళు ఎంత దుర్మార్గానికయినా ఎవకడుగు వెయ్యరని అనిపిస్తన్నదిరా నాకూ. నాకేదో బయంగా అనిపిస్తన్నదిరా"

"అని పిస్తే...."

"పులుల మధ్యన మేక పిల్లనీ, పిల్లుల మధ్యన కోడి పిల్లని పెట్టినట్టు, ఆ రత్తిని దీసుకొచ్చి నువు వీళ్ళ మధ్యన పెట్టి నిమ్మకు నీరెత్తినట్టు, నేజెప్పేది పట్టించుకోకుండా ప్రెశ్నల మీద ప్రెశ్నలు వేస్తావుంటావు! ఎర్రి నాయాలా? నీకేమీ అనిపిచ్చటంలా? బేఫికరుగా ఎట్టా వుంటావురా? ఆ లండీ కొడుకులు ఎంతకయినా తెగించేగల్రు! ఇకనయినా నీ జాగర్త నువ్వు పడితే మంచిదిరా. నామాట నీవంట బట్టిందా?"

"పాపం పండితే బద్దలవగల్దు! మరేం ఫర్లేదులేవే."

"నువ్వు ఆట్టాగే అనుకుంటా సలిమిడి సుద్దలాగా పడివుండు. నిన్ను ఎర్రి నాయాల్ని చేసి, ఎనక తాటాకులు కట్టారని నీకు తెలవదు. కానీ! నాబయమల్లా ఆళ్ళు ఆరత్తిని ఏం జేత్తారోననే! అర్థమయిందా?"

"అయితే ఇప్పుడు నన్ను ఏం జేయమంటావ్?"

"సాయంగా నీకే, అంత అన్యాయం జరుగుతా వుంటే, సూస్తా ఎట్టా వూరుకుంటావ్‌రా?"

"ఇప్పుడు నాకేమన్యాయం జరిగిందీ?"

"ఛూ.. నువ్వు నిజంగా ఎర్రి నా కొడుకువేరా. నీ కర్మ ఎట్టా వుంటే అట్టా జరుగుద్ది గానీ-అయినా నాకెందుకు తెవకా!

ఇయ్యన్నీ ఎవడి ఏడ్పు వాడు ఏడుస్తాడు. ఎవడి చావు వాడు చస్తాడు. ఈ ప్రపం చంలో అనాదిగాఎందరు పిచ్చి నాకొడుకు లకు ఎన్నెన్ని అన్యాయాలు జరగటం లేదూ?" విసురుగా గమేళా ఎత్తుకుని నాంఛా రయ్య వెళ్ళాడు.

నల్లరంగు పాంటుల్లో. ఆకు పచ్చ రంగు షర్టుల్ని. అసహ్యంగా వికారంగా దోపుకుని కిళ్ళీలు నవుల్తూ. ఎగిరెగిరి పడ్తూ. కిచకిచలాడ్తూ- మీరయ్య మేస్త్రీ ముద్దుల కొడుకులు సోములూ. భీములూ అక్కడికి వచ్చారు.

"అన్నా! నీ పేరేంటి?"

తిరపతి తలెత్తి చూసాడు. వాళ్ళు పక పక లాడారు. తిరపతి తలవంచుకున్నాడు.

"ఒరేయ్! నిన్నేరా గాడిదా"

"కుంటి లంజా కొడకా! 'మాలు'సరిగ్గా కలవటం లేదంటన్నాడు తాపీ మేస్త్రీ. కబ్బులిచ్చి నిన్ను పెట్టుకుంది ఎందుకు రా?"

"ఇక్కడికి వచ్చేది పిచ్చ పిచ్చ వేషాలు వెయ్యటాన్కి కాదురా. వళ్ళు వంచి కష్టపడి పనిచేయాలి."

తిరపతి వంగి. మాలు కలపటంలో మునిగి పోయాడు.

"ఈ పెంట ముండా కొడుక్కి గర్వం ఎక్కువ లాగుందిరా."

"గర్వం గాదురా. ఎర్రి ముండా కొడుకు. ఎర్రాడి పెళ్ళం వాడకల్లా వది నని. ఈడి పెళ్ళాం అటు ప్రక్క రంగేళీ వేషాలు ఏస్తావుంది. ఈడిక్కడ పనెగ్గొ ట్టాలని...."

చేస్తావున్న పనాపి. లేచి నిటారుగా నిలబడి, తీక్షణంగా వాళ్ళ వంక చూశాడు తిరపతి.

"ఏట్రా గుడ్లు పెద్దవి చేసి చూస్తు వున్నావ్?"

"వెర్రి ముదిరిందేమో. పన్నెండు గంటలవుతాంది గాదా."

"ఒరేయి. కళ్ళు మూసుకుని ఒళ్ళొంచి పన్జెయ్యరా. నీ వల్ల నేమవుతుందనిరా. అలా గుడ్లురిమి బెదిరించాలని చూస్తావ్?"

"లాగి ఒక్కటిచ్చుకుంటే తిక్క కుదుర్తుంది గదా."

"వద్దులేరా! మనం వీడ్ని తంతే వదిన బాధ పడుతుంది. వదిన మనస్సు బాధ

# నాటక రంగం

## శ్రీమతి యం. పార్వతి

విజయవాడలో పుట్టి. హైదరాబాదులో మెట్టిన శ్రీమతి పార్వతి హైదరాబాదు. మాడ పాటి హనుమంతరావు బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతూ. తొలిసారి "భరత మాత"గా రంగస్థలం ప్రవేశించింది.



శ్రీ గిడుతూరి సూర్యం. శ్రీ బెల్లంకొండ రామదాసు పార్వతిని ప్రోత్సాహిక నాటక రంగానికి పరిచయం చేశారు. శ్రీ డి. రాజే శ్వరరావు. శ్రీ కె యస్. యన్. మూర్తి. శ్రీ యస్. కె. ఆంజనేయులు గారలు. పార్వతిని సమర్థవంతమైన నటిగా తీర్చి దిద్దారు. అందుకు తోడు ఆమె భర్త శ్రీ ఎం. లక్ష్మీపతి కూడా చక్కనినటుడవడం. ఆమె నటిగా అత్యున్నతస్థాయి అందుకునేందుకు దోహదమైంది.

1961నుంచి. శ్రీమతి పార్వతి హైద్రా బాద్ లో విస్తృతంగా నాటక ప్రదర్శనల్లో పాల్గొంది. "ఉమర్ ఖయ్యాం". ఆత్మీ యులు. కలసిన మనసులు. మాష్టర్జీ. ఆహుతి. పేదరైతు. కులంలేని పిల్ల. పల్లె పడుచు. ఇలా ఎన్నో నాటకాల్లో నటిం చింది.

శ్రీ మల్లాది సూర్యనారాయణగారు శ్రీమతి పార్వతి గాత్రశుద్ధికీ, వాచికాభి నయానికీ ముగ్ధులై ఆమెను పద్యాల నాటకా లకు ప్రోత్సహించారు. ఆయన తర్ఫీదులో శ్రీమతి పార్వతి "హరిశ్చంద్ర" లో చంద్రమతిగా అనేకసార్లు ఆయన సరసన నటించింది. అది మొదలు అటు సాంఘిక నాటకాలు. పద్యాల నాటకాలు ఆడుతూ. క్రమశిక్షణ గల నటిగా శ్రీమతి పార్వతి పేరుపొందింది.


1964 లో ఆంధ్ర నాటక కళాపరిషత్. అనంతపురంలో "చిట్టి" నాటికలో ఉత్తమ నటిగా బహుమతి అందుకుంది.

హైద్రాబాదు సెక్రటేరియట్ కల్చ రల్ ఎసోసియేషన్ వారి "అల్లూరి సీతారామ రాజు"లో సీతగా పాత్రధారణ చేసి, కేరళ రాష్ట్రంలో పర్యటించింది. సనత్ నగర్ సాంస్కృతిక సంఘం వారి "కరుణించని దేవతలు". "సత్యం వధ-ధర్మంచెఱ"లో పాత్రధారణ చేసి. కాశ్మీర్, ఢిల్లీ. చండీ గర్ లలో పర్యటించిన శ్రీమతి పార్వతి విగర్వి.

ఇంతవరకూ. మూడువేల నాటక ప్రద ర్శనల్లో పాల్గొనిన శ్రీమతి పార్వతి "నటీ శిరోమణి బిరుదాంకిత". రేడియో. టి. వి. కళాకారిణి.

1947లో విజయదశమినాడు. విజయ వాడలో జన్మించిన పార్వతి. తన పన్నెం డవ సంవత్సరంలో శ్రీ యం. లక్ష్మీపతికి జీవితంలోనూ. రంగస్థలంమీద సహధర్మ చారిణిగావుంటూ. కొన్నాళ్లు పంతులమ్మ ఉద్యోగంకూడా చేసి. అన్నిటా సమర్థు రాలనిపించుకుంది.

—తారక రామారావు



వస్తే నేను భరించలేన్రా? వదిన ఎంత మంచిది!"

"పోన్లే. వెధవని వదిలేద్దాం. కనీసం వదిన కోసమయినా మనం ఈ చీమ వెధవని క్షమించాలి గదా"

"ఒరేయి. పిచ్చి వెధవా. అసలు నీకు బుద్ధుందంట్రా? నీకు డబ్బులే ముఖ్యమను కుంటే, మమ్మల్నడిగితే ఇచ్చే వాళ్ళం గాదూ. అంతేగాని. చాతగాని ముచ్చు నాయాలివి. లేతమల్లి పువ్వులాంటి మా వదిన్ని తీసుకొచ్చి. ఈ ఎండలో, ఈ దుమ్ములో, ఈ చెమటలో పెడతావా?"

"ఈ చెమటకి చీర రవికా తడిసి. దుమ్ముగొట్టుకుని నానా అవస్థా పడ్తూ. నిన్ను తిట్టుకుంటూ, నీక్కావల్సిన ఆ పది రూపాయల కోసం మా వదిన పడే ఆ కష్టం చూసి మా గుండెలు తరుక్కు పోతు న్నాయిరా. ఎర్రి తిరపతయ్యా! ఛీ! నీకు బుద్ధిలేదురా."

"ఏంట్రా ఆ మిర్రి చూపులూ? అంత పొగరు నీకు పనికి రాదురా."

"పళ్ళు చిమ చిమలాడ్తా వుందేంటి?"

"సాచి.రొండుచ్చుకుంటే దాడీ రిపేరు కొచ్చి మూలబడినప్పుడు గాని, ఆపొగరు దిగేట్టు లేదు.అంత పనీ జరగాల్నా?"

"అవిట్నా కొడుకా! గుంట డీసిపాతి పెడితే నీకు దిక్కెవర్రా?"

"అందువలన ఆ ఎర్రి చూపులు మాని. దాడీ దెబ్బ తినేయగల్దు!"

"అవిటి ప్రాణం రా అన్నా అనీ వచ్చు! జాగర్త."

"అప్పుడు నీ పెళ్లానికి దిక్కెవర్రా? అయ్యో! వదినా."

"మనమేగా!"

"అహ్హహ్హహ! హాహాహా"

'మాలు' గలపటం ఆపి. విటూరుగా లేచి నిలబడ్డాడు తిరపతి. అతని కళ్ళు చింత నిప్పులు గక్కాయి. కండరాలు రాళ్ళల్లా గట్టిగా అయ్యాయి. నెత్తురు సల సలామరిగింది.

"తిక్క వెధవా! ఏంట్రా ఆ చూపులూ?'ఒక చూపు' చూడమంటావా?"

"ఈడి సంగతి తరవాత చూసుకుందాం గాని, పదరా వదిన దగ్గర కెల్దాం."

"ఈడిని ఎంత సేపులే! ఒక్క తన్ను తన్నితే నెత్తురు గక్కుని ఛస్తాడు." "పద పద"! కోతుల్లాగా వాళ్ళు ఎగుర్తూ పోయారు.


నాంచారయ్య వచ్చాడు. "ఏంట్రా! ఆ ముండ్నా కొడుకులు అంటన్నారూ?"

"ఏం లేదులేవే!" విచారంగా అన్నాడు తిరపతి.

తల వంచుకుని పని చేసుకుపోతున్న తిరపతి వంక జాలిగా కొన్ని క్షణాలుచూసి నిట్టూర్చాడు. నాంచారయ్య. ఆ తర్వాత నాంచారయ్య కాండ్రించి పూసిన పుమ్ము

## బ్లాక్ అండ్ బ్లూ

మా వీధి వీడియోలో
టూ ఇన్ వన్ 'షో'లు:
'స్త్రీ తృష్ణ జ్వాలలు'
ప్రేక్షకులకి !



'శ్రీకృష్ణ లీలలు'
పర్యవేక్షకులకి !!

—తిరుమూరు సుధాకర్ రెడ్డి




మోత ఆ ప్రదేశంలో ప్రళయ గర్జన లాగా ప్రతి ధ్వనించింది.

ఒంటి గంటయింది.

కూలీలు అన్నాలకి లేచారు. మళ్ళీ మూడింటికే పనిలోకి దిగటం. ఎండ! ఏమొండిది? కూలీలు కొండల సందున పారే సెలయేట్లో స్తానాలు చేసి వస్తామని బయలుదేరారు. మొగ కూలీలు, కాళ్ళూ, చేతులూ కడుక్కుని చెట్ల కింద అన్నాల దగ్గరకి చేరుకోగానే—అల్లంత దూరాన కనుమరుగవగానే—

రవికలూ, చీరలూ విప్పి జాడించి ఆరేసి, ఆడంగులు.

ఆ గుట్టల మధ్యన, చెట్ల సందున, సెల యేట్లో జలకాలాడి ఆడి ఆడి అలిసి ఆనం దించి, ఆరిన బట్టలు కట్టుకుని, సిగ్గుని కప్పుకుని. ఒడ్డెక్కి.

కూలీ ఆడంగులు ఒకరూ, ఒకరూ వస్తూ వుండగా—అలిసిన శరీరం సేద దీరగా వళ్ళు మరచి బాగా అందరి కంటే వెనకబడిన రత్తి, ఒంటరిగా మెల్లమెల్లగా అడుగులు వేసి.

ఆ సెలయేటి వద్దున ఎత్తు గుట్ట మీది వేప చెట్టు క్రిందకి రాగానే, అందాకాదాగి ఆ చెట్టుమీంచి కోతుల్లాగా దూకిన దున్న పోతులు సోములూ, భీములూ రత్తి మీద విరుచుకు పడ్డారు; కనువిందుచేసిన నగ్న సౌందర్యం, కామాన్ని ప్రేరే పించగా, పేట్రేగిన ఒకడు రాక్షసుడిలా రత్తిని పట్టుకోగా, నోరు మూయగా, నొక్కిగా అదిమి పట్టగా, రెండవవాడు, రవిక చించి చీరను లాగబోయాడు.

గిలగిలలాడింది రత్తి.

లబలబలాడింది రత్తి.

గజగజ వణికింది రత్తి.

విల విల వణికింది రత్తి. కబంధ హస్తాలు రత్తిని బంధించాయి. రత్తి క్రూర మయిన పులుల బారిన పడిన మేక పిల్ల లాగా అయిపోయింది.

"అమ్మో! అమ్మో!"

"అయ్యో! అయ్యో!"

అని అనాలన్నా నోరు విడదు. నోరు నొక్కేశారు. మీద బడ్తున్నారు. ఇంతా లస్యం అయిందేమిటా అని—

అనుమానం వచ్చి, అటువయిపువచ్చిన తిరపతి. పౌరుషం చెలరేగిన కుక్క పిల్ల

లాగా వాళ్ళ మీదకి వురికాడు. శక్తి నంతా కూడదీసుకొని ధన్ ధన్ మని బలంగా ఆ రాక్షసులిద్దరి మొహాలమీద గుద్దాడు. అతని చేతిలో వున్న అన్నం మూట క్రింద పడింది. తోకాడిస్తూ నల్ల కుక్క ఆమూట దగ్గరకెళ్ళి నిలబడింది.

అనుకోని ఈ పరిణామానికి బిత్తర పోయిన సోములూ, భీములూ కొన్నిక్షణాల లోనే తెప్పరిల్లి, బలం కూడదీసుకుని పళ్ళు పట పట కొరికి—

గిజ గిజలాడ్తూ

గజగజ వణుకుతూ

వున్న రత్తిని వొదిలి, అమాంతం తిర పతి మీద విరుచుకుపడ్డారు.

ధనాధన్

ఫటాఫట్

ఛట్ ఛట్. ఛళ్....!

"అమ్మా!" తిరపతి క్రింద పడి పోయి మెలికలు తిరిగాడు, బాధగా.

మూగగా భరించాడు ఆ గుద్దుల్ని. వాళ్ళిద్దరు, తనొక్కడే!

"కుంట్నా కొడకా! మా మీద చెయ్యి ఎత్తటానిక్కి నీకెన్ని దమ్ములు్రా?"-ధన్!

"తిక్క వెధవ్వి నీకింత బలం ఎక్కడ్నుంచి వచ్చిందిరా?"-ఫట్.

"నీ వెర్రి కుదురుస్తానుండరా, పెంట నాయాలా?"-ఛళ్!

'అమ్మో! అమ్మో!'

గిలగిల్లాడి పోయాడు తిరపతి. గజ గజ వణుకుతూ, భీతహరిణేక్షణ లాగా చూస్తూన్నది రత్తి. 'అయ్యో! ఏమిటీ అన్యాయం!?'

"అబ్బా! అబ్బా!-" తిరపతి మూలుగులు దీనంగా వున్నాయ్.

అట్నుంచి, ఇట్నుంచి, అన్ని వయిపుల్నుంచీ ధన్ధన్మని పోట్లు పొడుస్తున్నారు. మదించిన దున్న పోతుల్లాంటి ఆరాక్షసుల పోట్లకుతిరపతి శరీరంతూట్లు పడింది. అతని శరీరంలో ఎముకలు ఒక్కటన్నా మిగల కుండా విరిగి నట్లయింది. అతని మొహం రక్తసిక్తమయింది. నోటి నుంచీ, ముక్కున్నుంచీ, ఎర్రగా రక్తం వచ్చి ధారలు కట్టింది. పెనగులాడ్తూ దెబ్బలు తింటూనే వాళ్ళిద్దర్నీ దెబ్బ గొట్టటానికి ప్రయత్నం చేసాడు తిరపతి. శక్తినంతా కూడదీశాడు. 'ఫాట్'మన్న ఆ దెబ్బకి -

సోములు మూతి పగిలింది. ఎర్రగా భయంకరంగా అయింది. పైశాచికతతో వికటాట్టహాసం చేసాడు సోములు.

బలహీనుడ్ని క్రూరంగా తన కాళ్ళ క్రింద వడేసి అణగ ద్రొక్కటంఅన్నది సహజమయిన హక్కుగా భావించిన బల వంతుడు, ఎదురు దెబ్బ తగిలితే, ఎంత రాక్షసకృత్యం చెయ్యటానికయినా వెను దీయక పోవటమూ, ఆ బలం లేని వాడ్ని చీమలాగా నలిపి వేయటమూ, ప్రకృతి తనకు ఇచ్చిన సహజ సిద్దమయి నహక్కు అని భావించే ప్రమాదం ఏనాడూవున్నది, వుంటున్నది.

కసిగా చెలరేగిన భీములు పీరపంతో శక్తి వుడిగి పడివున్న తిరపతిని పెడ రెక్కలు విరిచి పట్టుకోగా—

తిరపతి మొహం బ్రద్దలు కొట్టి, ఏక్ ధంన సఫా చెయ్యాలన్న కసితో పెద్ద బండరాయిని చేతుల్లోకి తీసుకుని, క్రూరంగా చూస్తూ భయంకరంగా దగ్గరకు వెళ్తున్నాడు సోములు కసిగా.

గజగజలాడ్తూ రత్తి క్రిందపడిన అన్నం మూట దగ్గరకి పరిగెత్తింది. 'అయ్యో!

'అయి పోయింది. అయిపోయిందా? తిరపతి పని అయిపోయినట్లేనా? నాయన్లారా? ప్రపంచ సోదరుల్లారా! పాపం, పుణ్యం, నీతి న్యాయం అనేవి లేవా? వుండవా? అన్యాయం కౌగిట్లో న్యాయం నలిగిపోయి గిజగిజలాడి, దెబ్బలు తిని, రక్తం కార్చి నశించి పోవలసిందేనా? ఇదెక్కడి పద్ధతి? ఎవరు పెట్టిన సంప్రదాయం!? ఏరకపు ప్రపంచ న్యాయం?

నల్లకుక్క పెకలించిన అన్నం మూట లోంచి, రత్తి గుప్పెటలోకి చేరిన ఎర్రటి గొడ్డు కారం సృష్టిలోని వేగాన్నంతటినీ అందుకుని- అప్పుడు అక్షణాల్లోనే-

—అత్యద్భుతంగా, ఆ ఇద్దరు రాక్షసుల కళ్ళల్లో పడింది. కళ్ళల్లో కారం మంటలు చెలరేగగా, లుంగలు చుట్టుకుని క్రిందబడి దొర్లుతూ వున్న ఆ పీచుల్ని అక్కడే వాళ్ళపాపానికి వాళ్ళని వొదిలి—

కన్నీళ్ళతో, ఆనందంతో, ఏడుస్తూ, నవ్వుతో, చేతులు చేతులు పట్టుకుని, ఒక ర్నొకరు కావులించుకుని, నడిచి పోతూ వున్న రత్తినీ, తిరపతినీ చూసి బండల మీద తేలిపోతూ వున్న ఎండ వేడిగా నిట్టూర్చింది.

## దేవుడు

నీ గుడి గడప త్రొక్కలేదు
సగటు మనిషి ఈనాడు
నిత్యావసర వస్తువుల్లాగ
నీ దర్శనాలు
నీ ప్రసాదాలు
నీ పూజల రేట్లు
ఆకాశాన్ని అంటుకుంటుంటే
నీ పేరుమీద
వ్యాపార సరళిలో
డబ్బును గుట్టలు గుట్టలుగా
ప్రజల నుండి దోచుకుంటుంటే
చూస్తున్నావు మౌనంగా
ఏమీ పట్టనట్టు.

—కో. వేంకట పాపారావు

